# ఇండియన్ పాలిటీ

## వార్తల్లోని అంశాలు

**1.** ఇటీవల వార్తల్లోకొచ్చిన షెడ్యూల్డ్ కులాలు/ తెగల సవరణకు సంబంధించి రాష్ట్రపతి ఎవరిని సంప్రదించి వీటిని నిర్ణయిస్తారు?

1) సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి
2) సంబంధిత రాష్ట్ర గవర్నర్
3) ప్రధానమంత్రి
4) కేంద్ర హోం శాఖామంత్రి

**2.** కింది ఏ అధికరణం రాష్ట్రపతికి షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారాన్ని కల్పిస్తుంది?

1) 341 2) 342 3) 338 4) 339

**3.** కింది ఏ అధికరణం షెడ్యూల్డ్ తెగలను నిర్ణయించే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పిస్తుంది?

1) 341 2) 342 3) 338 4) 339

**4.** కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమాన్ని ఏ మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తోంది?

1) గ్రామీణాభివృద్ధి
2) మానవ వనరుల అభివృద్ధి
3) గిరిజన వ్యవహారాలు
4) సామాజిక న్యాయం, సాధికారత

**5.** జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఏ అధికరణం ప్రకారం ఏర్పడింది?

1) 338 2) 339 3) 340 4) 341

**6.** జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఏ అధికరణ ప్రకారం ఏర్పడింది?

1) 338 2) 338(ఎ) 3) 339 4) 341

**7.** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) నవంబరు 9 2) ఆగస్టు 9 3) సెప్టెంబరు 9 4) జనవరి 9

**8.** ఏ అధికరణం ప్రకారం ఎస్.సి, ఎస్.టిల సంక్షేమం కోసం కేంద్రం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ నిధులను కేటాయిస్తుంది?

1) 280 2) 244 3) 338 4) 275

**9.** ఎస్.సి, ఎస్.టిలకు సామాజిక, విద్యా రంగాల్లో ప్రత్యేక సదుపాయాలను ఏ అధికరణం ప్రకారం కల్పించవచ్చు?

1) 15(1) 2) 15(2) 3) 15(4) 4) 15(3)

**10.** 'ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి శ్రద్ధ చూపాలి' దీనికి సంబంధించిన రాజ్యాంగ అధికరణ ఏది?

1) 43 2) 44 3) 45 4) 46

**11.** ఎస్.సి వర్గీకరణకు సంబంధించి జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ఇచ్చిన నివేదికపై అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకోవాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 2005 2) 2006 3) 2007 4) 2008

**12.** జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ఎప్పుడు నివేదికను సమర్పించింది?

1) 2006 2) 2007 3) 2008 4) 2009

**13.** షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ, ఉపవర్గీకరణ కోసం రాజ్యాంగంలోని ఏ అధికరణను సవరించాలని జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ సిఫారసు చేసింది?

1) అధికరణ 340 2) అధికరణ 341 3) అధికరణ 342 4) అధికరణ 16

**14.** ఎస్.టిల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం 2015, మార్చి 3న ఏ కమిషన్‌ను ఏర్పాటు చేసింది?

1) ఎస్. చెల్లప్ప 2) బి.యస్. రాములు 3) సుధీర్ 4) జస్టిస్ శ్రీకృష్ణ

**15.** ఎస్.సి, ఎస్.టి విద్యార్థుల కోసం ఉచితవిద్యా విధానం – 'అన్వేష' పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?

1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్ 3) ఒడిశా 4) గుజరాత్

**16.** షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వ్యవసాయేతర రంగాల్లో నెలకొల్పే పరిశ్రమలకు బ్యాంకు రుణాలను అందుబాటులోకి తీసుకురావడానికి కింది ఏ కేంద్రప్రభుత్వ పథకాన్ని ప్రవేశపెట్టారు?

1) స్టాండ్ అప్ ఇండియా 2) స్టార్ట్ అప్ ఇండియా

3) మేడ్ ఇన్ ఇండియా 4) మై ఇండియా

**17.** కేంద్ర బడ్జెట్‌లో 'స్టాండ్ అప్ ఇండియా' పథకానికి ఎంత మొత్తాన్ని కేటాయించారు (రూపాయల్లో)?

1) రూ. 300 కోట్లు 2) రూ. 400 కోట్లు 3) రూ. 500 కోట్లు 4) రూ. 600 కోట్లు

**18.** కిందివాటిలో వెనుకబడిన తరగతుల (బీసీ) సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అధ్యయనానికి తెలంగాణ ప్రభుత్వం నియమించిన కమిషన్ ఏది?

1) బి.ఎస్. రాములు 2) సుధీర్ కమిషన్

3) జస్టిస్ కె.ఎల్. మంజునాథ్ 4) ఆర్. కృష్ణయ్య

**19.** ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ చైర్మన్ ఎవరు?

1) బి.ఎస్. రాములు 2) జస్టిస్ కె.ఎల్. మంజునాథ్

3) సుధీర్ 4) ఆర్. కృష్ణయ్య

**20.** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కేటాయించిన 10% రిజర్వేషన్ల ఆర్డినెన్సును ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. అది ఏది?

1) దిల్లీ 2) గుజరాత్ 3) కర్ణాటక 4) తమిళనాడు

**21.** కేంద్రం ఇతర వెనుకబడిన తరగతుల జాబితాలోకి (ఓబీసీ) కొన్ని కొత్త కులాలను చేర్చడానికి నిర్ణయం తీసుకుంది. వాటిని గుర్తించడానికి కేంద్రప్రభుత్వం మొదటగా ఏ కమిషన్‌ను ఏర్పాటు చేసింది?

1) కాకా కలేల్కర్ కమిషన్ 2) బి.సి. మండల్ కమిషన్

3) రామనందన్ ప్రసాద్ కమిషన్ 4) సర్కారియా కమిషన్

**22.** ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) సామాజిక, విద్యా పరిస్థితుల అధ్యయనానికి రాష్ట్రపతి ఒక జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయవచ్చు. దీనికి సంబంధించిన రాజ్యాంగ అధికరణం ఏది?

1) 338ఎ 2) 339 3) 340 4) 341

**23.** కాకా కలేల్కర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1950 2) 1951 3) 1952 4) 1953

**24.** కాకా కలేల్కర్ కమిషన్ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?

1) 1953 2) 1954 3) 1955 4) 1956

**25.** కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) రెండో వెనుకబడిన తరగతుల కమిషన్‌ను (మండల కమిషన్) మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వం 1979లో ఏర్పాటు చేసింది.

బి) మండల కమిషన్ తన నివేదికను 1980లో సమర్పించింది.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి లు రెండూ 4) ఎ, బి రెండూ కావు

**26.** మండల కమిషన్ సిఫారసులను 1990లో ఆమోదించిన ప్రధాని ఎవరు?

1) వి.పి. సింగ్ 2) రాజీవ్ గాంధీ 3) ఇందిరా గాంధీ 4) చరణ్ సింగ్

**27.** కిందివాటిలో ఇతర వెనుకబడిన తరగతుల్లో (ఓబీసీ) క్రిమిలేయర్‌ను ప్రస్తావించే కేసు ఏది?

1) బాలాజీ 2) ఎస్.ఆర్. బొమ్మై 3) ఇందిరా సాహ్నీ 4) అశోక్ కుమార్ ఠాగూర్

**28.** ఇతర వెనుకబడిన తరగతుల్లో (ఓబీసీ) క్రిమిలేయర్‌ను గుర్తించడానికి ఏ కమిషన్‌ను నియమించారు?

1) మండల కమిషన్ 2) రామ్‌నందన్ ప్రసాద్ కమిషన్

3) సర్కారియా కమిషన్ 4) మజన్ మోహన్ పూంజి కమిషన్

**29.** రామ్‌నందన్ ప్రసాద్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1992 2) 1993 3) 1994 4) 1995

**30.** రామ్‌నందన్ ప్రసాద్ కమిషన్ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?

1) 1994 2) 1992 3) 1993 4) 1995

**31.** రామ్‌నందన్ ప్రసాద్ సిఫారసుల మేరకు పార్లమెంటు ఏ కమిషన్‌ను ఏర్పాటు చేసింది?

1) జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్

2) జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్

3) జాతీయ మైనారిటీ కమిషన్

4) జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC)

**32.** కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC) స్థానంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల కమిషన్‌ను (NCSEBC) ఏర్పాటు చేసి, రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడానికి నిర్ణయం తీసుకుంది. అయితే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC)కి సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలేవి?

ఎ) ఇది 1993లో ఏర్పడింది

బి) ఇది చట్టబద్ధ సంస్థ

సి) ఇది రాజ్యాంగబద్ధ సంస్థ

1) ఎ, బి 2) ఎ, సి 3) బి 4) ఎ, బి, సి

**33.** జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్ ఎవరు?

1) నందకుమార్ సాయి 2) పి.ఎల్. పూనియా

3) రామ్‌నందన్ ప్రసాద్ 4) ఎవరూ కాదు

**34.** కిందివాటిలో ముస్లింల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం నియమించిన కమిషన్ ఏది?

1) సుధీర్ కమిషన్ 2) బి.ఎస్. రాములు

3) జస్టిస్ కె.ఎల్. మంజునాథ్ 4) ఆర్. కృష్ణయ్య

**35.** ఇటీవల ఏ రాష్ట్ర శాసనసభ వెనుకబడిన ముస్లింలకు 12%, గిరిజనులకు 10% రిజర్వేషన్లను కల్పించడానికి ఆమోదం తెలిపింది?

1) తెలంగాణ
2) ఆంధ్రప్రదేశ్
3) తమిళనాడు
4) కర్ణాటక

**36.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దుకాన్ – ఔర్ – మకాన్, రోష్నీ పథకాలు ఎవరికి ఉద్దేశించినవి?

1) వికలాంగులు
2) వృద్ధులు
3) మహిళలు
4) మైనారిటీలు

**37.** కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) మత, భాషా సంబంధ మైనారిటీలపై రంగనాథ్‌మిశ్రా కమిషన్‌ను 2004లో ఏర్పాటు చేశారు.

బి) ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం 2005లో రాజేంద్రసింగ్ సచార్ కమిటీని ఏర్పాటు చేశారు.

సి) రాజేంద్రసింగ్ సచార్ కమిటీ సిఫారసుల ఆధారంగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ 15 సూత్రాల కార్యక్రమాన్ని 2006లో ప్రారంభించారు.

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, సి
4) ఎ, బి, సి

**38.** కిందివాటిని జతపరచండి.

ఎ) జాతీయ ఎస్.టి. కమిషన్ — 1) నందకుమార్ సాయి
బి) జాతీయ ఎస్.సి. కమిషన్ — 2) ప్రస్తుతం ఖాళీ
సి) జాతీయ మహిళా కమిషన్ — 3) లలిత కుమార మంగళం
డి) జాతీయ మైనారిటీ కమిషన్ — 4) నసీమ్ అహమ్మద్

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**39.** తెలంగాణలో కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపిల్లల వివాహ ఖర్చు కోసం అందించే మొత్తాన్ని ఇటీవల బడ్జెట్‌లో రూ. 51,000 నుంచి ఎంతకు పెంచారు?

1) రూ. 75,000
2) రూ. 60,000
3) రూ. లక్ష
4) రూ. 75,116

**40.** జతపరచండి.

**మంత్రిత్వశాఖ** — **ప్రస్తుత మంత్రి**
ఎ) మైనారిటీ వ్యవహారాలు — 1) ముక్తార్ అబ్బాస్ నఖ్వీ
బి) గిరిజన వ్యవహారాలు — 2) జూయల్ ఓరమ్
సి) సామాజిక న్యాయం, సాధికారత — 3) తావర్‌చంద్ గెహ్లాట్
డి) మహిళాశిశు సంక్షేమం — 4) మేనకా సంజయ్ గాంధీ

1) ఎ-1, బి-2, సి-3 డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-4, సి-2, డి-3
4) ఎ-1, బి-3, సి-2, డి-4

**41.** మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లను కల్పించాలని ఇటీవల ఏ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) కర్ణాటక 4) తమిళనాడు

**జవాబులు**

1-2; 2-1; 3-2; 4-4; 5-1; 6-2; 7-2; 8-4; 9-3; 10-4; 11-2; 12-3; 13-2; 14-1; 15-3; 16-1; 17-3; 18-1; 19-2; 20-2; 21-1; 22-3; 23-4; 24-3; 25-3; 26-1; 27-3; 28-2; 29-2; 30-3; 31-4; 32-1; 33-4; 34-1; 35-1; 36-4; 37-4; 38-1; 39-4; 40-1; 41-1.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net